Regd No. H. 18

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 8-6-73

'నిర్మల'
డీలక్సు వక్కపొడి
పెండ్లిండ్లకు
ప్రత్యేకము
ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఫోన్: 795, 796.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 22

Visit for all your
"BINNY" Requirments
SAFIRE
Phone: 103
Exclusive Show Room for
BINNY'S
TEXTILES and GARMENTS
CHNNABAZAR-NELLORE.
This is the only
Mill Approved Show-Room.

# విధి వంచితులు!



మల్లికార్జునరెడ్డి (34)

కాకాణి మల్లికార్జునరెడ్డి (34), రఘునాథరెడ్డి (30) విధివంచితు లయ్యారు!

కాకతాళీయంగా- ఒక్కరు పోతగిన పనికి ఇద్దరెందుకు ప్రయాణమై పోతారు? రిజర్వుచేసుకున్న లింక్ ఎక్స్‌ప్రెస్ ఎందుకు తప్పి పోతుంది? జి. టి. కైనా పోదామని రిజర్వేషనుకొరకు ప్రయత్నించి విఫలమవడమేకాక, అది శుక్ర వారం రాత్రికికాని ఢిల్లీకి చేరదనే తప్పు సమాచారం ఎందుకు అందు తుంది? విమానం టిక్కెట్లు ముందు లేవని, వెయిటింగ్‌లోవుండి ఆ టిక్కెట ఎందుకు దొరుకుతాయి?- విధిచే వంచింపబడి, మృత్యు ముఖంగా తరమబడడం తప్పితే ఈ సంఘటనలకు ఏమి వ్యాఖ్యా నం చెప్పుకోగలం?

గుండెలను బండచేసే ఘోర మరణాలివి. నూనూగు మీసాల నవయవ్వనులు; స్నేహ సౌహార్ద సౌజన్యాలు వెల్లివిరిసే స్ఫురద్రూ పులు; వినయ వివేక సంపన్నులు; వయస్సులో చిన్నవైనా వ్యాపార ములో అఖండులుగా గుర్తింపు పొందిన సోదరులు; వికసించి తావులు వెదజల్లుతుండిన పరిమళ పుష్పాలు; ముప్పయిపండ్లకే శత మానం పూర్తిచేసుకున్న దురదృష్ట వంతులు! ఒక్కత్రుటిలో హఠా త్తుగా సంభవించిన వీరి మరణ వార్త విని చకితులుకానివారులేరు; విదారంతో స్తంభీభూతులు కాని వారులేరు; శోకంతో కళ్లు చెమ్మ గిలనివారులేరు. అపరిచితులకే అశనిపాతంవలె వుండినది. పరి చితుల, సన్నిహితుల హృదయాలు ఎంతగా క్షోభించిపోయి వుంటా యోగదా!

మల్లికార్జునరెడ్డి, రఘునాథ రెడ్డి మైకా ఎగుమతి వ్యాపా



రఘునాథరెడ్డి (30)

రంలో వున్నారు. అన్న మల్లికార్జున రెడ్డి గూడూరులోను, తమ్ముడు

—తరువాయి 6 వ పేజీలో

# పి. వి. వారసుడికోసం అన్వేషణ

## చొక్కారావు బసిరెడ్డిగారలు ఎందుకు దగ్గరవుతున్నట్లు?

కాంగ్రెసు రాజకీయ వర్గాలు గతవారం అంతా చాలా చలాకీగా కనపడ్డాయి. రాష్ట్ర సమైక్యత నిలబెట్టడం అనేది యీనాడు తెలంగాణా కాంగ్రెసు వాదుల భుజస్కంధాల మీద వుంది. వారేమో యీనాడు రెండుగా చీలిపోయారు. ఒక వర్గం సమైక్యతలోనే రాష్ట్రానికి భవి ష్యత్తువుంది, అందుకని వేర్పాటు వాదానికి కారణమౌతున్న ఆటంకాలను నిర్నిబంధ పద్ధతిలో తొలగించాలంటారు. అసలు నిర్నిబంధమయిన సమైక్యత అంటే రాష్ట్ర విభజనకే దోహదం చేస్తుంది; అందుచేత మధ్యేమార్గమే శ్రేయస్కరం అంటారు రెండోవర్గంవారు. మధ్యేమార్గస్థులకు నాయకుడు మాజీ ముఖ్యమంత్రి పి. వి.

అయితే యీ వర్గానికి- ఎందరు సభ్యు లున్నారనే విషయం అటుంచి-ఒక స్వయం కృతమైన ప్రతిబంధకం వుంది. రాష్ట్ర సమైక్యత కోసం ఎంతదూరం పోవాలి,

### మా హైదరాబాదు విలేఖరి

తెలంగాణా నేతలు కోర్కెలు ఏ మేరకు తీర్చవలసి వస్తుందనే విషయమై అభిప్రాయాలు ఏర్పడిపోయాయి. పోతే తెలంగాణా ప్రత్యేక వాదులు తగాని, ఆంధ్ర వేర్పాటు వాదులకు గాని ఆ ప్రతిపాదనలు ఎంతవరకు ఆమోదయోగ్యం అనేది చిక్కు సమస్యలోనే చిక్కుపడిపోయి వుంటుంది. తెలంగాణా, ఆంధ్ర అనే భేదం లేకుండా అందరు వేర్పాటువాదులకు పి. వి. రాజకీయాలు వెగటు కలిగించాయి. ఈనాడు ఆ వర్గం సూచించబోయే పరిష్కారమార్గం ఆమోద యోగ్యం కాకుండా పోవడానికి కారణం వారి యోగ్యతాయోగ్యతలు ఏమున్నా పి. వి. పేరుతో కలిసి వుండడమే వాటిని త్రోసిపుచ్చడానికి కారణం కాగలదు.

రాజకీయ ప్రతిపాదనలు ప్రాతిపది

—తరువాయి 7 వ పేజీలో

## పద్మా ఫైనాన్స్ కార్పొరేషన్

సంతపేట - నెల్లూరు-1

మా బెనిఫిట్ స్కీము మొదటి డ్రా
20-6-73 తేదిన జరుగునటుల
నిర్ణయించినాము

స్కీములో చేరిన మెంబర్లు పైకమును 10-6-73 తేదిలోగా చెల్లించవలసి నదిగా కోరుచున్నాము. పై స్కీములో క్రొత్తగా చేరదలచుకున్న మెంబర్లు వెంటనే చేరవచ్చును.

— భాగస్థులు.

## ROTARY FREE EYE CAMP

ఉచిత నేత్రచికిత్స శిబిరము

యల్లాయపాళెం - కోవూరు తాలూకా.

నెల్లూరు రోటరీక్లబ్బు సభ్యులు పై ఉచిత నేత్రచికిత్స శిబి రమును (Eye Camp) 16-6-73 తేదిన ప్రారంభించి వారంరోజులు జరుపబడును. చికిత్స పొందగోరువారు, కంటిపొర ఆపరేషన్ (Cataract) చేయించుకొనదలచినవారు 16-6-73 ఉదయం 9 గంటలకు హాజరై పరీక్షచేయించుకొనవలెను. కంటి పొర ఆపరేషన్ చేయించుకొనదలచినవారు వారికి సహాయముగ ఒక మనిషిని తెచ్చుకొనవచ్చును. కన్ను ఆపరేషన్ చేయించుకొన్న వారికి వసతి ఆహారము, కంటిఅద్దములు ఉచితము.

| పరీక్ష స్థలము | కాలము |
|---|---|
| జిల్లాపరిషత్ హైస్కూలు, యల్లాయపాళెం | 9.00 గం. 16-6-73 శనివారం |

ఇట్లు
నెల్లూరు రోటరీక్లబ్బు సభ్యులు - నెల్లూరు.

